క్లుప్తంగా

గ్రామాభివృద్ధికి సహకరించాలి

మునగపాక : మునగపాక గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ దిమ్మల అప్పారావు కోరారు. గ్రామాభివృద్ధి ప్రణాళికలో భాగంగా గురువారం మునగపాకలో ర్యాలీ నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ దశలవారీగా సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు పెంటకోట స్వామి సత్యనారాయణ, పార్టీ అధికార ప్రతినిధి కాశీబాబు, వైఎస్సార్ సీపీ నేత అప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ మహేష్, ఈవోఆర్డీ ఈశ్వరరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఖో-ఖోలో విజేత మునగపాక

మునగపాక : యలమంచిలి నియోజకవర్గంలో జరిగిన ఖో-ఖో పోటీల్లో మునగపాక మండలం ప్రథమ స్థానం కైవసం చేసుకుంది. ఆడుదాం ఆంధ్రాలో భాగంగా యలమంచిలిలో ఈ నెల 24న నిర్వహించిన నియోజకవర్గ స్థాయి పోటీల్లో భాగంగా మునగపాక జట్టు రాంబిల్లి, అచ్యుతాపురం మండలాలతో తలపడి ప్రథమస్థానం దక్కించుకున్నారు. వారిని పలువురు అభినందించారు. జిల్లా స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు.

వలంటీర్లు పారదర్శకంగా ఉండాలి

అచ్యుతాపురం : మండలంలోని ఎం.జగన్నాథపురంలో వలంటీర్లతో ఎంపీటీసీ రావి నాగలక్ష్మి శోభన్‌బాబు, మాజీ సర్పంచ్ భీముని వెంకటేశ్వరరావు గురువారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న వలంటీర్లు పారదర్శకంగా ఉండాలని వెంకటేశ్వరరావు అన్నారు. అర్హులందరికీ న్యాయం జరగాలని శోభన్‌బాబు సూచించారు.

రేపు ఎన్నికల శంఖారావం



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు రమేష్

కోటవురట్ల: భీమిలి నియోజకవర్గంలో ఈ నెల 27న జరగనున్న ఎన్నికల శంఖారావాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు పైల రమేష్ కోరారు. ఎన్నికల శంఖారావంపై కోటవురట్లలో గురువారం సమావేశం నిర్వహించారు. రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో అభిమానులు, కార్యకర్తలు, నాయకులు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మండలానికి 10 బస్సులు కేటాయించారని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి సర్పంచులు, ఎంపీటీసీలు బాధ్యత వహించాలని కోరారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి యల్లపు కుమారరాజా, పార్టీ నాయకులు సిద్దాబత్తుల సత్యనారాయణ, ఎంపీటీసీ పెట్ల రాంబాబు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పీఎన్ఆర్‌పేటలో చోరీ

యలమంచిలి రూరల్: మండలంలోని పీఎన్ఆర్‌పేట గ్రామంలో గురువారం సాయంత్రం చోరీ జరిగింది. గ్రామంలో ఏటికొప్పాకకు వెళ్లే రహదారిలో సూరకాసుల అప్పలనాయుడు ఇంట్లో వెనుక తలుపు గడియ విరగ్గొట్టిన గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి బీరువాలో ఉన్న రెండు జతల బంగారు చెవి రింగులు అపహరించుకు పోయారు. చోరీ జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేరు. సమాచారం తెలుసుకున్న పోలీసులు గ్రామానికి వెళ్లి చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు అప్పలనాయుడు కుమారుడు వాసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు యలమంచిలి రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

దోసూరులో ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



ఆరోగ్య కార్డులు పంపిణీ చేస్తున్న దృశ్యం

అచ్యుతాపురం : మండలంలోని దోసూరు గ్రామంలో గురువారం ఆరోగ్య శ్రీ కార్డులను కో-ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్ పంపిణీ చేశారు. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ పరిధిని 25 లక్షల రూపాయలకు పెంచి పేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించేలా సీఎం జగన్ చర్యలు తీసుకున్నారని తెలిపారు. గండి రాజు, గొర్లె ప్రసన్నకుమార్, గండి అప్పారావు పాల్గొన్నారు.

ఓటు సామాన్యుడి వజ్రాయుధం

- నక్కపల్లిలో ఘనంగా ఓటరు దినోత్సవం
- సీనియర్ సిటిజన్లకు ఘనంగా సత్కారం



రాజుపేట ఎంపీయూపీ స్కూల్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు



నక్కపల్లిలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, ఓటర్లు



ఎస్.రాయవరం ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ చేస్తున్న తహసీల్దార్, సచివాలయ సిబ్బంది

నక్కపల్లి : ఓటు సామాన్యుడి చేతిలో వజ్రాయుధం లాంటిదని, దానిని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ అంబేద్కర్, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని గురువారం నక్కపల్లి ఉన్నత పాఠశాల మైదానంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటర్లతో మానవహారం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన వారికి కొత్తగా ఓటరు గుర్తింపుకార్డులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి ఓటుకు మాత్రమే ఉంటుందన్నారు. ఓటు విలువను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకునేలా ఓటును సద్వినియోగం చేసుకుంటామంటూ ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. సీనియర్ సిటిజన్లను సన్మానించారు. ఈ సందర్భంగా ముగ్గులపోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. పెదబోదిగల్లంలో కూడా ఓటరు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో స్వస్తిక్ ఆకారంలో కూర్చొని ఓటు ప్రాధాన్యాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, ఎంఈవో కుంచం నరేష్, డీటీ తాతాచార్యులు, హెచ్ఎం రాణిలలిత, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్ ఆచార్యులు, రెవెన్యూ సిబ్బంది బంగారు పాప పాల్గొన్నారు.

అర్హులంతా ఓటు నమోదు చేసుకోవాలి

మునగపాక : ప్రతి ఒక్కరూ తమ ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌ఛార్జి తహసీల్దార్ వినయ్‌కుమార్ కోరారు. జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా గురువారం మునగపాకలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నీతి నిజాయితీ కలిగిన వ్యక్తులను ఎన్నుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు.



దిమిలిలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్య సిబ్బంది

ఓటు విలువ తెలుసుకోవాలి.

కోటవురట్ల: మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. రాజుపేట ఎంపీయూపీ స్కూల్, కె.వెంకటాపురంలోని జెడ్పీ హైస్కూల్లో ఓటు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించి ప్రతిజ్ఞ చేయించారు. హెచ్ఎం షేక్ ఖాలీషా మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. అందరూ ఓటు హక్కు వినియోగించుకోవడం ద్వారా నవ సమాజాన్ని స్థాపించుకోవచ్చన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బోదిగల్లంలో స్వస్తిక్ ఆకారంలో కూర్చొన్న విద్యార్థులు

మెరుగైన పాలకులను ఎన్నుకునే అవకాశం

ఎస్.రాయవరం : ఓటు వజ్రాయుధం అని తహసీల్దార్ కె.విజయ్‌కుమార్ అన్నారు. మండలంలో జాతీయ ఓటరు దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాసామ్యంలో ఓటు హక్కు మంచి వ్యక్తులను ఎన్నుకుని, మెరుగైన సమాజాన్ని నిర్మించడానికి దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పలు సచివాలయాల్లో సీనియర్ ఓటర్లను దుస్సాలువాతో సత్కరించారు.

పాయకరావుపేట : ప్రతి ఓటరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ కె.జయప్రకాష్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులతో ఓటు హక్కు వినియోగించుకోవడంపై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. తహసీల్దార్ కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి, తాండవ సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఓటు హక్కు వినియోగించుకోనే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీటీ కె.నూకరాజు పాల్గొన్నారు.

రాంబిల్లి : మండల కేంద్రంలో తహసీల్దార్ పి.భాగ్యవతి ఆధ్వర్యంలో ఓటర్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. దిమిలి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించి ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో రాజు పాల్గొన్నారు.



నక్కపల్లిలో సీనియర్ సిటిజన్లను సన్మానిస్తున్న దృశ్యం



దార్లపూడిలో సీనియర్ ఓటర్లను సత్కరిస్తున్న వీఆర్వో జోగారావు



సీనియర్ సిటిజన్స్‌ను సన్మానిస్తున్న అధికారులు

అచ్యుతాపురం : అచ్యుతాపురం ఎంఈఓ కార్యాలయం వద్ద గురువారం ఓట్ ఫర్ ఓపీఎస్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 28న రాజమండ్రిలో ఓట్ ఫర్ ఓపీఎస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు యూనియన్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నానాజీ, సుభాషిణీ దేవి, శ్రీలక్ష్మి, మహిమారావు, సూర్యలక్ష్మి, మురళీప్రసన్న పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



ఓటు హక్కు వినియోగంపై మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు



ఓటర్ల దినోత్సవ ర్యాలీలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోరమ, తహసీల్దార్ రాణీ అమ్మాజీ

- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మనోరమ
- యలమంచిలిలో అవగాహన ర్యాలీ

యలమంచిలి : ఎన్నికల్లో ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుతంగా ప్రజలు తమ ఓటు హక్కును విధిగా ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని యలమంచిలి ఎస్ఏవోబి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.మనోరమ అన్నారు. 14 జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని యలమంచిలి తహసీల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థులకు ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించుకోవాలని, ఓటు వేయడంలో నిర్లక్ష్యం చూపరాదని కోరారు. పట్టణంలో విద్యార్థులతో ఓటరు చైతన్య ర్యాలీని చేపట్టి వైఎస్సార్ విగ్రహం పట్టణ ప్రధాన రహదారిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఓటరుగా గర్విస్తున్నాను ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నాను అనే నినాదంతో విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బందితో కలసి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రాణీ అమ్మాజీ, డిప్యూటీ తహసీల్దారు వీరభద్రాచారి, ఎలక్షన్ డీటీ గణపతిరావు, పట్టణ ఎస్ఐ పాపినాయుడు, మున్సిపల్ మేనేజరు ప్రభాకరరావు, సచివాలయ మహిళా పోలీసు కూమారి, ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రికెట్, బ్యాడ్మింటన్‌లో విజేతలుగా యలమంచిలి



నియోజక వర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీపీ గోవింద్



రసవత్తరంగా క్రికెట్ మ్యాచ్

యలమంచిలి : విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాన్ని పరీక్షించుకునేందుకు ఆడుదాం ఆంధ్రా క్రీడలు ఎంతో ఉపయోగపడుతున్నాయని యలమంచిలి ఎంపీపీ బోదెపు గోవింద్ అన్నారు.ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి క్రీడల్లో భాగంగా గురువారం యలమంచిలి డిగ్రీ కళాశాల మైదానంలో ఎంపీపీ, ఎంపీడీవో అప్పలనాయుడుతో కలసి క్రికెట్, బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకుని ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలని ఆకాంక్షించారు. అనంతరం రసవత్తరంగా జరిగిన పోటీల్లో క్రికెట్‌లో యలమంచిలి మండలం ప్రథమ స్థానంలో నిలిచింది. అచ్చుతాపురం, రాంబిల్లి తరువాతి స్థానాల్లో నిలిచాయి. పురుషుల బ్యాడ్మింటన్‌లో యలమంచిలి మండల జట్టు ప్రథమస్థానంలో నిలిచింది. అచ్చుతాపురం, మునగపాక తరువాతి స్థానాలు దక్కించుకున్నాయి. మహిళల బ్యాడ్మింటన్‌లో యలమంచిలి ప్రథమం, మునగపాక ద్వితీయ, అచ్చుతాపురం తృతీయస్థానాలు దక్కించుకున్నాయని ఎంపీడీవో తెలిపారు.

భారీ వాహనాలను నిరోధించాలి

మునగపాక : పరిమితికి మించి రాకపోకలు సాగిస్తున్న భారీ వాహనాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మునగపాకలో ఆందోళన నిర్వహించారు. కొంతకాలంగా పూడిమడక రోడ్డు శిథిలావస్థకు గురికావడంతో రాకపోకలు సాగించే వారు పడుతున్న ఇబ్బందులను పరిష్కరించాలని కోరుతూ ఆందోళనలు చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదని రైతు సంఘ అధ్యక్షుడు ఆడారి మహేష్ ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే భారీ వాహనాలు పరిమితికి మించి లోడుతో రావడం వల్ల ఎప్పుడు ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనకు గురికావాల్సి వస్తుందన్నారు. సంబంధిత అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఆందోళనలో పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి కోనపల్లి రామ్మోహనరావు, మొల్లేటి సత్యనారాయణ, సూరిశెట్టి అప్పలనాయుడు, మళ్ల రామజోగినాయుడు, మళ్ల కృష్ణ, పెంటకోట ఆదినారాయణ పాల్గొన్నారు.



మునగపాకలో ఆందోళన చేస్తున్న దృశ్యం

ముగిసిన నియోజకవర్గ స్థాయి క్రీడలు

ఎస్.రాయవరం : మండలంలో నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడలు గురువారం ముగిసాయి. అడ్డురోడ్డు వేద ట్రెనింగ్ ప్లే గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న ఫైనల్స్ పూర్తి చేసి విజేతలను ఎంపిక చేశారు. గురువారం బాలిక కబడ్డీ జట్లు తలపడగా ప్రథమ స్థానంలో పాయకరావుపేట మండలం, ద్వితీయ స్థానంలో ఎస్.రాయవరం మండలాలు నిలిచాయి. తృతీయస్థానంలో నక్కపల్లి మండలం నిలిచింది. ఖోఖోలో పాయకరావుపేట, నక్కపల్లి, ఎస్.రాయవరం వరుస స్థానాల్లో నిలిచాయి. బ్యాడ్మింటన్‌లో ప్రథమ స్థానంలో కోటఉరట్ల నిలువగా, పాయకరావుపేట, ఎస్.రాయవరం తరువాతి స్థానాల్లో నిలిచాయి. అలాగే వాలీబాల్‌లో పాయకరావుపేట ప్రథమ స్థానంలో నిలవగా, నక్కపల్లి, ఎస్.రాయవరం తరువాత స్థానాల్లో నిలిచాయి.



పోటీలో తలపడుతున్న బాలికల కబడ్డీ జట్లు

పేటసూదిపురంలో ఫ్యామిలీ డాక్టర్ సేవలు

ఎస్.రాయవరం: గ్రామాల్లో ఇంటివద్దకే వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని సర్వసిద్ధి పీహెచ్‌సీ వైద్యాధికారి వాసంతి సూచించారు. పేటసూదిపురం గ్రామంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నిర్వహించారు. పలువురికి దీర్ఘకాలిక వ్యాధులకు వైద్య సేవలు అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. బీపీ, సుగర్, ఫిట్స్, థైరాయిడ్, పక్షవాతం, గుండె జబ్బుతో బాధపడిన వారికి నెలకు సరిపడా మందులు అందజేసి, జాగ్రత్తలు చెప్పారు. ఇంటివద్ద కదల్లేని స్థితిలో ఉన్న రోగుల వద్దకు కూడా వచ్చి వైద్య సేవలు అందించారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

మునగపాక : మండలంలో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపీడీవో ఎం.మన్మథరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మలాడ(బీసీ జనరల్),మునగపాక-2(బీసీ బీ మహిళ), నాగులాపల్లి-1 (బీసీ మహిళ),నాగులాపల్లి-2(ఎస్సీ మహిళ) పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హులైన వారంతా పదో తరగతి ఉత్తీర్ణులు కావడంతో పాటు 26 నుంచి 27వ తేదీ వరకు దరఖాస్తులు అందజేయాల్సి ఉందన్నారు. ఇంటర్వ్యూలు ఈ నెల 29న నిర్వహిస్తామన్నారు. ఎంపిక కాబడిన వలంటీర్లకు ఈ నెల 31న నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఎన్నికల శంఖారావం సభకు తరలి రావాలి

రాంబిల్లి : ఈ నెల 27న భీమిలిలో జగనన్న నిర్వహించే ఎన్నికల శంఖారావ సభకు వైఎస్ఆర్ పార్టీ కుటుంబసభ్యులందరూ తరలి రావాలని ఆయా పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు కిషోర్ కోరారు. రాంబిల్లిలో గురువారం ఆయన పార్టీ నాయకుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ శిరీష శ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

కొరుప్రోలులో వికసిత్ భారత్

ఎస్.రాయవరం : ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని ఎంపీడీవో రామచంద్రమూర్తి అన్నారు. పెనుగొల్లు, కొరుప్రోలు గ్రామాల్లో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తం అందజేసి పథకాలు విడివిడిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాలు ఏ మేర సద్వినియోగం చేసుకుంటున్నారన్న అంశంపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్‌లు నాగశ్రీదేవి, సూరివేణి, ఏపీవో సత్యవతి, అయుర్వేదిక్ డాక్టర్ సుజాత, కార్యదర్శి రామలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

రాంబిల్లి : కొత్తూరు ఉన్నత పాఠశాలలో గురువారం 8వ తరగతి విద్యార్థులకు సర్పంచ్ నానేపల్లి లక్ష్మీసాయి వరప్రసాద్ , ఎంపీటీసీ సభ్యులు ఎస్.రత్నం సన్యాసిరావు చేతుల మీదుగా అందజేశారు. బై జూస్ కంటెంట్‌తో కూడిన ఈ ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం రాధా మధవి సూచించారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



కొత్తూరు ఉన్నత పాఠశాలలో ట్యాబులు అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టెన్త్ మోడల్ పరీక్షలు

ఎస్.రాయవరం: పది పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తే తదుపరి చదువులకు మంచి మార్గాలు ఎంచుకోవచ్చని కొరుప్రోలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సకురు సత్యనారాయణ అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం ఎస్.రాయవరం, నక్కపల్లి మండలాల్లో 10వ తరగతి విద్యార్థులకు మోడల్ టెస్టులు నిర్వహించారు.

చిట్టిబోయిన పాలెంలో ఇళ్ల స్థలాల పంపిణీ

అచ్యుతాపురం : సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని యలమంచిలి ఎమ్మెల్యే ఉప్పలపాటి రమణమూర్తి రాజు (కన్నబాబు) అన్నారు. అచ్యుతాపురం మండలంలోని ఇరువాడ శివారు చిట్టిబోయినపాలెంలో ఇళ్ల స్థలాల పంపిణీ గురువారం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ యలమంచిలి నియోజకవర్గంలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల స్థలాలను పంపిణీ చేస్తున్నామని, అవసరమైతే ప్రైవేట్ భూముల్ని సైతం కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. ఇళ్ల నిర్మాణం చేపట్టిన వెంటనే మౌలిక సదుపాయాలను కల్పిస్తామని వెల్లడించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమార వర్మ, సర్పంచ్ పిళ్లా సతీష్, దేశంశెట్టి శంకర్‌రావు, ఎంపీపీ కోన బుజ్జి, జెడ్పీటీసీ లాలం రాంబాబు, కో-ఆప్షన్ జెడ్పీటీసీ నర్మాల కుమార్, వెంకునాయుడు, శ్రీను, వెంకట్, శేషు, నాయుడుబాబు, శేఖర్ పాల్గొన్నారు.



లబ్ధిదారులకు పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు

ఘనంగా దుర్గాలమ్మ తీర్థం

రాంబిల్లి: కొండవారపాలెం గ్రామంలో గురువారం దుర్గాలమ్మ తీర్థ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.



భక్తులకు దర్శనమిచ్చిన దుర్గాలమ్మ అమ్మవారు

ఆసరాతో మహిళలకు ఆర్థిక స్వావలంబన

రాంబిల్లి: వైఎస్సార్ ఆసరాతో మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యపడిందని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు(కన్నబాబు)అన్నారు. రాంబిల్లిలో గురువారం ఆయన వైఎస్సార్ ఆసరా చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తొలుత జగనన్న చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాంబిల్లి మండలంలో నాలుగు విడతల్లో 1156 మంది లబ్ధిదారులకు రూ.32.38 కోట్లు లబ్ధిని చేకూర్చినట్టు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ చంద్రబాబు అండ్ కో లేనిపోని ఆరోపణలు , అమలు సాధ్యం కాని హామీలు గుప్పిస్తారన్నారు. అక్రమాలు, అవినీతికి చోటు లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా సంక్షేమ పథకాలను అమలు చేసి చూపించిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి జగనన్నతోనే సాధ్యపడుతుందని డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ అన్నారు. జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగిందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ పి. భాగ్యవతి, ఎంపీడీవో కొండలరావు, ఎంపీపీ శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కిషోర్, సచివాలయ కన్వీనర్ రామకృష్ణ పాల్గొన్నారు.



రాంబిల్లిలో లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

పేదలకు భూ పట్టాల పంపిణీ

రాంబిల్లి : పేదలకు పట్టాలు అందజేసిన ఘనత దివంగత వై.ఎస్. రాజశేఖరరెడ్డి , వై.ఎస్.జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తి రాజు(కన్నబాబు) అన్నారు. లాలంకోడూరులో గురువారం ఆయన 17 మంది పేదలకు ఒక్కొక్కరికి 1.04 ఎకరం భూమి చొప్పున పట్టాలను అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ భూముల హక్కు కోసం పేదలు ఏళ్ల తరబడి ఎదురు చూసారని, ఇప్పుడు వారికి పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. వైఎస్సార్‌సీపీకి, జగనన్నకు అందరూ అండగా వుండాలన్నారు. లాలంకోడూరును అన్ని విధాలా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, తహసీల్దార్ పి.భాగ్యవతి, సర్పంచ్ లాలం రమణమూర్తి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత డీఎస్ఎన్ రాజు(బుజ్జి), వైస్ ఎంపీపీ నర్సింగరావు, వార్డు సభ్యురాలు వెంకటపద్మ, రమణాజీ పాల్గొన్నారు.



లాలంకోడూరులో భూ పట్టాలను అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు